GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శుక్రవారం-జనవరి 05-2024 పేజీలు : 3

రెండేళ్ల పసి కందును కడతేర్చిన కసాయి తండ్రి

- భార్యపై అనుమానంతో చిత్రహింసలు చేసి చంపిన వైనం

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

ఐజా పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గరలో ఉన్న కమ్మరి కుమారి కొడుకు అయిన బాబి(భార్గవ్)(36) కి కూతురు ,కుమారుడు ఉన్నారు.బార్య శ్రావణి (20) నీ 2 ఏళ్లుగా చిత్రహింసలు చేసి 4 నెలలుగా గొలుసుతో కట్టేసిన ఒక్కపూట కూడా భోజనం పెట్టుకుంటే వారం రోజుల క్రితం శ్రావణి ఇంట్లోంచి వెళ్లి పోతూ తన పిల్లలు కావాలి అని అడిగిన వాళ్ల అత్త ఇవ్వలేదు. అప్పటి నుండి మాటలు కూడా రాని పసికందు బాబును తండ్రి అయిన భార్గవ్ చిత్రహింసలు చేసి స్లీపింగ్ టాబ్లెట్స్ తాపీ చిత్రహింసలు చేసినాడు. గురువారం ఉదయం రక్తం కక్కి చనిపోయిన పసికందు చూసిన చుట్టు పక్కల వారు 100 కి కాల్ చేయడం వల్ల ఈ విషయం బయటికి వచ్చింది. బాబు తల్లి అయిన శ్రావణి ఫిర్యాదు మేరకు బాబును పోలీసులు పోస్టుమార్టం గద్వాల్ కు పంపించడం జరిగింది. శ్రావణి అత్తని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.చనిపోయిన బాబు యొక్క తండ్రి భార్గవ్ అనారోగ్య పరిస్థితులో హాస్పిటల్లో ఉన్నట్టు సమాచారం.

నన్ను అరెస్ట్ చేసేందుకు బిజెపి యత్నిస్తోంది : కేజ్రీవాల్

టీ మీడియా, జనవరి 4, న్యూఢిల్లీ :

తనను అరెస్ట్ చేసేందుకు బిజెపి యత్నిస్తోందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ గురువారం ధ్వజమెత్తారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఈడి విచారణకు గైర్హాజరైన సంగతి తెలిసిందే. ఈ కేసులో రెండేళ్లుగా దర్యాప్తు జరుగుతున్నా.. సార్వత్రిక ఎన్నికల ముందే సమన్లు ఎందుకు ఇవ్వాల్సివచ్చిందని నిలదీశారు. లిక్కర్ పాలసీలో ఎలాంటి అవినీతి జరగలేదని, కేవలం తనను అరెస్టు చేసేందుకు బిజెపి చేస్తున్న కుట్ర ఇదని మండిపడ్డారు. " గత రెండేళ్లుగా లిక్కర్ పాలసీ స్కామ్ గురించి అనేక సార్లు వింటున్నాం. ఈ రెండేళ్లలో బిజెపి దర్యాప్తు సంస్థలన్నీ పలు ప్రాంతాల్లో సోదాలు జరిపింది, పలువురిని అరెస్ట్ చేసింది. అయితే సోదాల్లో ఎక్కడ అవినీతి సొమ్ము అంటూ ఒక్క పైసా కూడా బయటపడలేదు. ఒకవేళ నిజంగానే అవినీతి జరిగితే ఆ కోట్లాది రూపాయలన్నీ ఎక్కడికి వెళ్లాయి?. డబ్బంతా గాల్లోనే మాయమైందా" అని కేజ్రీవాల్ ప్రశ్నించారు. ఎక్కడా అవినీతి జరగలేదని, జరిగి ఉంటే డబ్బుదొరికి ఉండేదని పునరుద్ఘాటించారు. ఈడి సమన్లపై స్పందిస్తూ.. "ఈడి సమన్లు చట్ట వ్యతిరేకంగా ఉన్నాయని న్యాయవాదులు చెప్పారని, అదే విషయాన్ని తాను ఈడి దృష్టికి కూడా తీసుకు వెళ్లానని కానీ వారి నుండి ఎలాంటి వివరణ రాలేదని అన్నారు. తనను అరెస్ట్ చేయడానికే సమన్లు జారీ చేస్తున్నారని, వచ్చేలోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేయకుండా అడ్డుకోవడమే బిజెపి లక్ష్యమని అన్నారు. నిజాయతీ తన ఆస్తి అని.. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తన పేరును చెడగొట్టడానికి బిజెపి చూస్తోందని మండిపడ్డారు.

నాన్న అడుగు జాడల్లో నడుస్తున్నా

- వైఎస్ షర్మిల

టీ మీడియా, జనవరి 4, న్యూఢిల్లీ:

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ.. వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి కాంగ్రెస్‌లో వైటీపీ ఒక భాగమని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. దేశంలో అన్ని వర్గాలను న్యాయం చేసే పార్టీ అని వెల్లడించారు. వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్ కోసమే పనిచేశారని చెప్పారు. మా నాన్న అడుగు జాడల్లోనే నడుస్తున్నాని పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటం తన తండ్రి కల అన్నారు. రాహుల్ జోడో యాత్ర వల్ల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందని చెప్పారు. జోడో యాత్ర ప్రజలతోపాటు తనలో కూడా విశ్వాసాన్ని నింపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఎన్నికల్లో పోటీ చేయలేదని స్పష్టం చేశారు.

కోదండ రామాలయానికి చేరిన అక్షింతలు

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

అయోధ్య నుండి పెబ్బేరు మండల పరిధిలోని సూగూరు గ్రామం శ్రీ కోదండ రామాలయానికి స్వామివారి అక్షింతలు లాంఛనంగా చేరాయి. ఈనెల 22వ తేదీన రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా భారతీయులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ అయోధ్య ట్రస్ట్ వారు ప్రతి ఇంటికి శ్రీరాముడి అక్షింతలు అందించాలన్న ఉద్దేశంతో పంపిన అక్షంతలను శ్రీవారి సేవకులైన సితార వెంకటేశ్వర్లు తన తలపై ఉంచుకుని శ్రీరామన స్మరణ చేస్తూ గర్భగుడిలో ఉంచి పూజారి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వెంకటస్వామి మాట్లాడుతూ దాదాపు 500 సంవత్సరాల హిందువుల కళ సాకారమైందన్నారు. ఈ సందర్భంగా సూగూరు గ్రామానికి అక్షంతలు రావడం ఆనందకరమైన విషయమన్నారు. మూడు రోజుల పూజల అనంతరం ఊరేగింపుగా శ్రీ రామ నామ స్మరణ చేస్తూ ప్రతి గడపకు అక్షింతలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు, మాధవుడు, నరసింహ నాయుడు, గోపాల్ వెంకటేశ్ సాగర్ వేణుగోపాల్ బాలు సుదర్శన చారి పాల్గొన్నారు.

పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టీ మీడియా, జనవరి 4, హైదరాబాద్ :

పార్టీ ఆదేశాలు ధిక్కరిస్తే కఠిన చర్యలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో జగిత్యాల జిల్లా జడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్, జడ్పీటీసీ సభ్యులు, జిల్లా నాయకులు గురువారం కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీచైర్‌పర్సన్ దావ వసంత సురేష్‌పై వస్తున్న అవిశ్వాస తీర్మానం పూర్తి అబద్ధమని , పూర్తి పదవికాలం పాటు ఆమెనే కొనసాగుతారని జడ్పీటీసీలు కేటీఆర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని జడ్పీ చైర్మన్, జిల్లా పరిషత్ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు.

ఉచిత విద్యుత్ పథకం కొనసాగుతుంది

- మంత్రి పొన్నం ప్రభాకర్

టీ మీడియా, జనవరి 4, హైదరాబాద్ :

రజక, నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.సెలూన్, లాండ్రీ, ధోబీఘాట్‌లకి విద్యుత్ అధికారులు కనెక్షన్ కట్ చేయరు. ఎవరు అధైర్యపడవద్దని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం 2021-22 ఆర్థిక సంవత్సరం నుంచి లాండ్రీలు, ధోబీ ఘాట్‌లు, హెయిర్ కటింగ్ సెలూన్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక శాఖ బడ్జెట్‌ను విడుదల చేయాలని ఈ మేరకు మంత్రి కోరారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమానుగతంగా తప్పకుండా అమలు చేస్తుందని హామినిచ్చారు. ఆరు గ్యారంటీల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

కేసీఆర్‌ను పరామర్శించిన సీఎం జగన్

టీ మీడియా, జనవరి 4, హైదరాబాద్ :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. గురువారం తాడేపల్లి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సీఎం జగన్.. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. అక్కడ జగన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. కేసీఆర్ ఇటీవలే తన ఫామ్‌హౌస్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్యులు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్.. కేసీఆర్‌ను పరామర్శించారు. బీఆర్ఎస్ అధినేత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు.

మోడీ ప్రభుత్వ దోపిడీకి నియంత్రణే లేదు

- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

టీ మీడియా, జనవరి 4, న్యూఢిల్లీ :

మోడీ ప్రభుత్వ దోపిడీకి నియంత్రణే లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గురువారం ధ్వజమెత్తారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గుతున్నప్పటికీ.. మోడీ ప్రభుత్వం మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం లేదని మండిపడ్డారు. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుకు ఇప్పట్లో అవకాశం లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై దేశీయ ఆయిల్ మార్కెటింగ్ సంస్థలతో ఎటువంటి చర్చలు జరగలేదని కూడా ఆయన స్పష్టం చేశారు. ఈవార్తలపై ఖర్గే స్పందించారు. 19 నెలల్లో క్రూడ్ ఆయిల్ ధర 39శాతం తగ్గిందంటూ వార్తాపత్రికల్లో వచ్చిన కథనాన్ని పోస్ట్ చేశారు. అయినా పెట్రోల్, డీజిల్ ధరల్లో తగ్గింపు లేదని దుయ్యబట్టారు. 'క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నాయి. కానీ, కేంద్ర ప్రభుత్వ దోపిడీ మాత్రం ఆగడం లేదు. ధరలు తగ్గించే విషయంపై ఆయిల్ కంపెనీలతో చర్చలు జరపలేదని కేంద్ర మంత్రులే చెబుతున్నారు. ఆయిల్ కంపెనీలు పెట్రోల్‌పై రూ.8 నుంచి రూ.10, డీజిల్‌పై రూ.3 నుంచి రూ.4 లాభం పొందుతున్నాయి' అని ఖర్గే పేర్కొన్నారు.

బీసీలకు ఏం చేశారని వైసిపి నేతలు సాధికార యాత్ర

- టిడిపి అధినేత చంద్రబాబు

టీ మీడియా, జనవరి 4, అమరావతి:



నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలంటే అవకాశం రావాలి.. అలా రాకపోతే ఎవరూ నాయకుడిగా మారలేరని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు కఱషి చేశానని.. ఆదాయం పెంచే మార్గాలను సూచించానని గుర్తు చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన 'జయహో బీసీ' సదస్సులో ఆయన మాట్లాడారు."టిడిపి ప్రభుత్వ హయాంలో ఆదరణ కార్యక్రమంతో బీసీలను ఆదుకున్నాం. 90 శాతం సబ్సిడీతో లబ్ధిదారులకు పరికరాలు అందజేశాం. 125 కులాలకు ఆర్థికసాయం చేసిన పార్టీ టిడిపియే. కార్పొరేషన్ల ద్వారా రూ.3,500 కోట్లు ఖర్చు చేశాం. రూ.75వేల కోట్లు ఖర్చు చేస్తామని చెప్పి.. నాలుగేళ్లలో బీసీలకు ఒక్క రూపాయి అయినా జగన్ ఇచ్చారా? కార్పొరేషన్లు పెట్టి నిధులు లేకపోతే లాభమేంటి?రూ.వందల కోట్ల విలువ చేసే పరికరాలను వైసిపి ప్రభుత్వం గోదాముల్లో ఉంచేసింది. వాటిని తుప్పు పట్టేలా మార్చారు తప్ప పేదలకు ఇవ్వలేదు.వైసిపి ప్రభుత్వం రాగానే 34 శాతం ఉన్న స్థానిక సంస్థల రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను రద్దు చేశారు. బీసీ భవనాలను కూడా పూర్తిచేయలేకపోయారు కానీ.. మూడు రాజధానులట! రాష్ట్రానికి అమరావతి ఒకటే రాజధాని.. దాన్ని పూర్తి చేస్తాం. బీసీలకు ఏం చేశారని వైసిపి నేతలు సాధికార యాత్ర చేపడుతున్నారు?" అని చంద్రబాబు నిలదీశారు.

మునిగిపోయే వైకాపా నావను ఏ శక్తీ కాపాడలేదు

- నారా లోకేశ్

టీ మీడియా, జనవరి 4, అమరావతి:

రాష్ట్రంలో వైసీపీ మునిగిపోయే నావ అని, అభ్యర్థులు పారిపోయినా, సీట్లు మార్చినా మునిగిపోయే వైసీపీ నావను ఏ శక్తీ కాపాడలేదని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. ప్రజాగ్రహానికి గురైన వైకాపా ఎమ్మెల్యేలు, ఎంపీలు పరారీలో ఉన్నారన్నారు. ఇప్పటివరకు 35 మంది తమ సొంత నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు భయపడి పారిపోయారని ఎద్దేవా చేశారు. వైకాపాలో ఓటమి భయానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మరో 50 మంది వైకాపా ఎమ్మెల్యేలు కూడా తమ సొంత స్థానాల్లో పోటీ చేసేందుకు విముఖంగా ఉన్నారని చెప్పారు. 2024లో ఇక జగన్ అధికారంలోకి రారని.. ఆంధ్రప్రదేశ్ బైబై జగన్ అంటోందని లోకేశ్ పేర్కొన్నారు.

ఓరుగల్లు మేయర్ పీఠంపై గురి పెట్టిన కాంగ్రెస్

- మ్యాజిక్ ఫిగర్ దాటేనా..!

టీ మీడియా, జనవరి 4, వరంగల్

హైదరాబాద్ తర్వాత రెండో అతిపెద్ద నగరం వరంగల్. దీంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ గురి పెట్టినట్లు కనిపిస్తోంది. ఇప్పటికే చుట్టుపక్కల మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాలతో కుర్చీలు హస్తం వశం అవుతుండగా, రాష్ట్రంలో కీలకమైన గ్రేటర్ మేయర్ సీటుపై మూడు రంగుల జెండాను ఎత్తాలని కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే గ్రేటర్ మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.తాజాగా వరంగల్ పశ్చిమ నియజక వర్గానికి చెందిన ఆరుగురుబి ఆర్ ఎస్ కార్పోరేటర్లు, ఐదుగురు మాజీ కార్పరేటర్లు, పలువురు ముఖ్య నేతలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో గ్రేటర్ వరంగల్‌లో పట్టు సారిస్తోంది కాంగ్రెస్. ఈ నేపథ్యంలోనే మేయర్ పీఠం దక్కించు కోవడం కోసం గతవారం రోజులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి చేస్తున్న మంతనాలు ఫలించాయి. ఆరుగురు బి ఆర్ ఎస్ కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..

స్కూలు బస్సు కింద పడి రెండేళ్ల పాప మృతి

టీ మీడియా, జనవరి 4, హైదరాబాద్ :

స్కూలు బస్సు కింద పడి రెండేళ్ల పాప అక్కడికక్కడే చనిపోయింది.. ఈ ఘటన హైదరాబాద్‌లోని హబ్సిగూడలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హబ్సిగూడలోని రవీంద్రనగర్‌కు చెందిన ఓ వ్యక్తి తన కొడుకును స్కూలు బస్సు ఎక్కించేందుకు తీసుకెళ్లాడు. రెండేళ్ల పాప పరుగులు పెడుతూ అన్న వెంటపడింది. తండ్రి వెనక వస్తుండగా పిల్లలు ఇద్దరూ ముందు నడిచారు. స్కూలు బస్సు రావడంతో బాబు జాగ్రత్తగా ఎక్కాడు.. బాబు ఇలా ఎక్కీఎక్కగానే డ్రైవర్ బస్సును ముందుకు కదిలించాడు. దీంతో పాప బస్సు టైర్ కింద పడి నలిగిపోయింది. తీవ్ర గాయాలతో ఘటన స్థలంలోనే మృతి చెందింది. కళ్ల ముందే కూతురు చనిపోవడంతో ఆ తండ్రి కన్నీటి పర్యంతమయ్యాడు. స్థానికులు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఢిల్లీ ఎయిమ్స్‌లో అగ్నిప్రమాదం

- కాలిబుడిదైన ఫర్నీర్, రికార్డులు

టీ మీడియా, జనవరి 4, న్యూఢిల్లీ:

దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో మరోసారి అగ్నిప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున ఎయిమ్స్ రెండో అంతస్తులో ఉన్న టీచింగ్ బ్లాక్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో డైరెక్టర్ కార్యాలయంలోని ఫర్నీచర్, ఆఫీసు రికార్డులు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అధికారులు చెప్పారు. మంటలు చెలరేగడానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని వెల్లడించారు. ఉదయం 5.59 గంటలకు అగ్నిప్రమాదం జరిగిందని.. 6.20 గంటలకు మంటలను అదుపులోకి తీసుకొచ్చామని తెలిపారు.

గ్రామ స్వరాజ్యంతో దేశం అభివృద్ధి

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

గ్రామ స్వరాజ్యం తో గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీ చెప్పిన మాటలకూ అనుగుణంగా ప్రభుత్వం గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం మణిగిళ్ల గ్రామంలో జెడ్పి చైర్మన్ లొకనాథ్ రెడ్డి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి రూ.21 లక్షల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం,ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం,రూ.24 లక్షల నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో నిర్మించిన నూతన ఆరోగ్య ఉప కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు గ్యారెంటీలను అమలు చేశామని మిగతా నాలుగు గ్యారెంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని అన్నారు.ప్రభుత్వ ఆరోగ్య సేవలను గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, ఆరోగ్య స్థితిగతులను మెరుగుపరచడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరితా తిరుపతి, ఎంపీపీ రఘు ప్రసాద్, రెడ్డి,జెడ్పిటిసి సభ్యులు రఘుపతిరెడీ ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి శేఖర్, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకృష్ణ అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, డిఆర్డిఓ నర్సింహులు,పంచాయతీ అధికారి సురేష్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ సాయినాథ్ రెడ్డి, తాసిల్దార్ కిషన్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్, నాయకులు వెంకటయ్య వెంకటేష్ మద్దిలేటి సురేష్ రాములు యాదవ్, మహేష్ రెడ్డి రాజ వర్ధన్ రెడ్డి, శివా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీ ప్రైవేట్ కంపెనీల దిష్టి బొమ్మ దహనం

● నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు తప్పవు

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

రామగుండం రీజియన్ పరిధిలోని సింగరేణి సంస్థ ద్వారా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఓసిపి)లు నిర్వహిస్తున్న తరుణంలో వాటికి అనుబంధంగా నడుస్తున్న ఓబీ కంపెనీలలో స్థానిక మరియు ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు 80% ఉద్యోగాల అవకాశాలు కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రోజు గోదావరిఖని లోని 5వ ఇంక్లైన్ సెంటర్ సింగరేణి కార్మికుడి విగ్రహం వద్ద ఓబీ కంపెనీల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని నూతన ఓపెన్ కాస్టు ప్రారంభిస్తూ వాటికి అనుబంధంగా ఓబీ వెలికితీత కొరకు పెద్ద పెద్ద ప్రైవేట్ ఓబీ కంపెనీలు టెండర్ల ద్వారా దక్కించుకొని అందులో పనిచేయడానికి (మ్యాన్ పవర్) 80% మందిని ఇతర రాష్ట్రాల నుండి ప్రైవేట్ కంపెనీల యాజమాన్యాలు వర్కర్లను తెచ్చుకొని పనిచేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నారని స్థానిక ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేనికుంట్ల నరేంద్ర, ఎం.శ్రీనివాస్,పి. అనిల్ కుమార్, నజీర్,సాయి,శంకర్, రామ్,కిరణ్ వాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరు దరఖాస్తు చేసుకోవాలి

● మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పోరేటర్ ముస్తఫా

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధి జవహర్ నగర్ లోని కార్పోరేటర్ ముస్తఫా నివాసం వద్ద గురువారం జరిగిన ప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్,44వ డివిజన్ కార్పోరేటర్ ఎండీ ముస్తఫా ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ...ప్రజా పాలనలో ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ నెల 6వ తేది వరకు ఈ ప్రజా పాలన కార్యక్రమం జరుగుతుందాని, రేషన్ కార్డ్ లేకున్న పథకాలకు అప్లికేషన్ చేసుకోవచ్చాని తెలిపారు.కార్పోరేటర్ ముస్తఫా మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని,ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందాని అన్నారు.మధ్యవర్తులను నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ విజయ్ కుమార్, స్పషల్ ఆఫీసర్ మెరాజ్ మెహముద్, సీ.ఎల్.ఆర్.పి కవిత, ఆర్.పి రాజేశ్వరి, సహేద,పద్మ, సరిత, అంగన్ వాడి టీచర్స్ జి.సుజాత, మల్లేశ్వరి,రాజేశ్వరి, స్వరూప,శ్రీలత, డాక్టర్ ఎండీ షాదిక్ పాషా,ఎ.ఎన్.ఎం శేశికళ,శ్రీమతి,ఆశ వర్కర్ స్వర్ణ, రాజేశ్వరి,సిరిపురం మహేశ్, దుళీకట్ట సతీశ్,పీక అరుణ్ కుమార్, రాపెల్లి కార్తీక్,బబ్బి, అవినాష్,రాజమోళి, పీక శివ,బత్తుల భారత్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

స్క్రాప్ దొంగలపై సింగరేణి సెక్యూరిటీ డేగ కన్ను

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

సింగరేణిలో సంస్థకు చెం దిన బొగ్గు, ఇనుప స్క్రాప్ తదితర వస్తువులు దొంగిలించేవారిపై సింగరేణి సెక్యూరిటీ ప్రత్యేక విభాగం ఉక్కుపాదం మోపింది.గురువారం రామగుండం1 లోని బాపూజీ నగర్ సమీ పంలో సంస్థకు చెందిన ఐరన్ ఫెన్సింగ్ లోడ్ అక్ర మంగా తరలిస్తున్నారనే సమాచారం ఎస్-ఎస్ఓ వీరారెడ్డి పగడ్బందీ చర్యలతో ఏసిటిఎస్ టీం మట్ట శ్రీధర్,సిబ్బందితో కలిసి ఆటో ట్రాలీ వెంబ డించి చాకచక్యంగా పట్టుకున్నారు.

అక్రమంగా తరలిస్తున్న బొగ్గును స్వాధీనం చేసుకున్న పోలీసులు

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

రెండు టన్నుల బొగ్గు పట్టివేత సింగరేణి సంస్థకి సంబంధించిన బొగ్గు అక్రమార్కుల నుండి రికవరీ చేసిన సెక్యూరిటీ సిబ్బంది. గురువారం ఓసిపి 5 డంప్ యార్డ్ వెనకాల కొందరు అక్రమార్కులు బొగ్గును దొంగలించి విలువ చేసి తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని. సమాచారం అందుకున్న పోలీసులు ఎస్ఎస్ఓ వీరారెడ్డి ఆదేశాలతో ఇన్స్ పెక్టర్ లు ఉమేష్, చందా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జమేదార్ బి ఓదెలు, సిబ్బందితో కలిసి సుమారు 11 వేల రూ"ల విలువ గల రెండు టన్నుల బొగ్గును రికవరీ చేశారు.

మనసున్న మారాజు.. మా.. మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాల్లో భాగంగా గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండలంలోని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా ప్రజల కష్ట నష్టాలు తెలుసుకుంటున్న క్రమంలో గుమ్మడం తండావాసి లక్ష్మన్ననాయక్ ద్విచక్ర వాహనములకు టైర్లు బాగాలేని విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అతని ద్విచక్ర వాహనానికి రెండు టైర్లు రెండు ట్యూబులు కొనుగోలు చేసి ఇప్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో తాండవాసులు చుట్టుపక్కల ప్రజలు ఎమ్మెల్యే ఉన్నత మనసుకు ఫిధా అయ్యారు. తండవాసులు ఎమ్మెల్యేకు జేజేలు పలికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన వదువరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు

టీ మీడియా జనవరి 04 ముత్తారం :

పెద్దపల్లి జిల్లా ముత్తరం మండలంలోని మచ్చుపేటలో మాదసు కావ్య శ్రీ సాయికృష్ణ వివాహ వేడుకల్లో మైదబండ లో కొంక సాగర్ శ్రావణి లకు ఇటీవల వివాహం వేడుకలో ఒడెడులో నాగుల భవాని ప్రశాంత్ వివాహ వేడుకల్లో దాసరి శ్రీకాంత్ వైషలి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ల శ్రీను బాబు వివాహం వేడుకలో హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగినేని జగన్ మోహన్ రావు చొప్పరి సదన%శీ%దం మండల అధ్యక్షులు దొడ్ల బాలాజీ, గాదం శ్రీనివాస్, కోళ విజయ్, బాలసాని రాజు, కుమార్, రాపెల్లి లింగరావు, మదవేనా చెంద్రమోగిలి గ్రామ శాఖ అధ్యక్షుడు అనుము సమ్మయ్య, బోలేని బుచ్చమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని

● సద్వినియోగం చేసుకోండి ● ఎంపిడిఓ శివ నాగజ్యోతి

టీ మీడియా, జనవరి 4, మహానంది:

జగనన్న ఆరోగ్య సురక్ష 2వ విడత కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శివ నాగజ్యోతి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ మహానంది మండలంలోని గోపవరం, బొల్లవరం, మసీదుపురం, తమ్మడపల్లె, గాజులపల్లె2, సీతారామపురం, బుక్కాపురం, మహానంది, అబ్బిపురం గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష 2 వ విడత కార్యక్రమం ఈ నెల 5నుండి మార్చి 5 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివ నాగజ్యోతి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని, గ్రామాల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

● వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరగా 5 కి.మీ. దూరంలో గల తిరుమలనాథ గుడి (తిరుమలయ్య గుడి) దిన దినాభివృద్ధి చెందుతూ ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్నది. భక్తుల కోర్కెలను తీరుస్తున్న తిరుమలనాథుడి దేవాలయానికి భక్తుల సంధర్శన పెరుగుతూనే వున్నది. తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో కూడా తిరుపతి తిరుమలలో ఏడు కొండలు వున్నట్లుగా ఇక్కడ కూడా ఏడు కొండలు వున్నవి. తిరుమలలోని అడవిలో వున్నట్లుగానే ఇక్కడి తిరుమలయ్య గుట్టలలో కూడా అత్యంత అరుదైన, విలువైన వృక్షజాతి ఔషధ మొక్కలు గలవు. గతంలో ప్రభుత్వ ఆచార్యులు (ప్రొఫెసర్) తిరుమలయ్య గుట్టలలో అత్యంత విలువైన ఔషద మొక్కలతోపాటు సంజీవని మొక్కను కూడా గుర్తించి ప్రపంచానికి తెలియజేశారు. ఇలా అత్యంత విలువైన మొక్కలతో కూడిన తిరుమలయ్య కొండలు గల అటవీ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచి పెద్ద పార్కును ఏర్పాటు చేసినచో విలువైన మొక్కలను కాపాడినట్లవుతుంది. పార్కుల్ల భక్తులకు, ప్రకృతి ప్రేమికులకు వనపర్తి జిల్లా కేంద్ర ప్రజలకు ఆహ్లాదం కలుగుతుంది. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో తిరుమలయ్య కొండపై గల తిరుమలనాథుడిని దర్శించుకొనేందుకు వనపర్తి జిల్లాలోని అన్ని గ్రామాల భక్తులు ప్రజలు వేలసంఖ్యలో దర్శించుకుంటున్నారు. మరియు ఇట్టి తిరుమలయ్య గుట్ట వనపర్తి కర్నూల్ ప్రధాన రోడ్డుకు అనుసరించి వున్నందున రవాణా సౌకర్యం కూడా చాలా బాగున్నది. దీనివల్ల తిరుమలయ్య గుట్ట దినదినాభివృద్ధి చెందుతున్నది. మరియు పై విషయాలను దృష్టలో వుంచుకుని తిరుమలయ్య కొండదగ్గరలో భక్తులకు, ప్రజలకు సౌకర్యం నిమిత్తం పార్క్, కళ్యాణ మండపము ఇతర వసతి సౌకర్యలు ఏర్పాటు చేసినచో వివాహాలు, శుభకార్యాలు చేసుకుంటూ ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందును. ఇట్టి సౌకర్యాలకు సరిపోయినందు భూమి ఇక్కడ పుష్కలంగా వున్నది.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇట్టి విషయముపై స్పందించి ఈ ప్రాంతాన్ని పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రకటించి పైతెలిపిన సౌకర్యాలు కల్పించాలని బంగారు శృతి భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి బిజెపి నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బిజెపి బచ్చురాము, వనపర్తి పట్టణ ఉపాధ్యక్షుడు పీఎం రాము, ఓం ప్రకాశ చారి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వోద్యోగుల వేతన వేతలకు చెక్ పెట్టిన కాంగ్రెస్ సర్కార్..

● ప్రజాపాలనలో వెల్లడించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

తెలంగాణా రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఉద్యోగుల వేతనాల కోసం తీవ్ర ఇబ్బందులు పడేవారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ అవసరాల కోసం అప్పులు చేసి మరీ జీవనం కొనసాగించే వారని, అలాంటి గడ్డు కాలాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెక్ పెట్టిందని, నేటి నుంచి ప్రతీ నెల ఒకటో తారీకు ప్రభుత్వ ఉద్యోగులందరికీ వేతనాలు అందుతాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మండలం పరిధిలోని కంచిరావుపల్లి గుమ్మడం గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి నీటి మూటలుగానే మిగిలిపోయిందని, కేవలం పాలకులు వారి సొంత ప్రయోజనాల కోసం అభివృద్ధి అంటూ ప్రజల దృష్టిని పక్కదారి పట్టించారే నిజమైన అభివృద్ధి జరగలేదన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని గ్రామాలలో పూర్తిస్థాయి అభివృద్ధి జరిగి ఉంటే ఎన్ని దరఖాస్తులు ఎలా వచ్చాయని ఎమ్మెల్యే ప్రశ్నించారు. నేటి నుంచి ఇందిరమ్మ రాజ్యంలో గడపగడపకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు వేచి చూడాల్సిన పనిలేదని, ప్రభుత్వమే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాల లబ్ధిని చేకూర్చేందుకు తమ ఇంటి తలుపులు తడుతుందని గ్రామ ప్రజలకు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఆరు పథకాలలో రెండు అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు. ప్రజా పాలన దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతీ సంవత్సరానికి మూడుసార్లు చొప్పున ప్రతీ మూడునెలలకు ఒకసారి ప్రజాపాలన దరఖాస్తు విధానం ఉంటుందని తెలిపారు. తమ గ్రామాన గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు పరిశీలన చేస్తారని ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారెంటీలు అందుతాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన దరఖాస్తులకు జనవరి 6వ తేదీ వరకు చివరి గడువు ఉంటుందని అనంతరం వంద రోజుల లోపు ప్రతి ఒక్కరి సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వనపర్తి ఎంపీపీ కిచ్చారెడ్డి, ఎంపీటీసీలు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

భూ సర్వే సవరణల పై గ్రామసభలు

● నేటి నుండి భూమి రీ సర్వే సమస్యలపై అర్జీల స్వీకరణ ● తహసిల్దార్ జనార్ధన్ శెట్టి

టీ మీడియా, జనవరి 4, మహానంది:

మహానంది మండలంలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద మొదటి, రెండవ విడతల్లో రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఈనెల 5 నుండి గ్రామసభలు నిర్వహించి రీ సర్వే సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని మహానంది తహసిల్దార్ జనార్ధన్ శెట్టి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ.రీ సర్వే పూర్తయిన గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే ఈ నెల 5 వ తేదీన బసవపురం, 6వ తేదీన నంది పల్లె, నందిపల్లి సీతారామపురం రస్తా 8వ తేదీన, మసీదుపురం 9వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరిస్తామన్నారు. గ్రామ సభ షెడ్యూల్, గ్రామంలో అర్జీలు స్వీకరించే ప్రదేశం, రెవెన్యూ బృంద సభ్యులు తదితర వివరాలు గ్రామ ప్రజలందరికీ తెలిసే విధంగా టామ్ - టామ్ ద్వారా విస్తృత ప్రచారం చేయవలసిందిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. గ్రామ సభలలో మిస్సయితే, రీ సర్వే పై ఏర్పాటు చేసిన గ్రామ బృంద సభ్యులు ఈనెల 16 తేదీ వరకు అర్జీలు స్వీకరిస్తారన్నారు. స్వీకరించిన అర్జీలను ఈ నెల 17 నుండి 21 లోపు సంబందిత గ్రామ బృందాలు రీ సర్వేపై పునః సమీక్షించి సంబంధిత పరిష్కార నివేదికలను కలెక్టర్ కార్యాలయానికి పంపాలని ఉన్నత అధికారుల నుండి ఆదేశాలు అందినట్లు తెలిపారు.

జోరుగా అక్రమ ఇసుక రవాణా

టీ మీడియా, జనవరి 4, ముత్తారం :

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల అడవి శ్రీరాంపూర్ లో ఇసుక క్వారీ లో డీడీలు లేని లారీల్లో ఇసుక దోపిడీ సహకరిస్తున్న అధికారులు. తాజాగా హరిపురం మాజీ సర్పంచ్ సంపత్ రావు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఫిర్యాదు ఇసుక క్వారీని తాజా మాజీ సర్పంచ్లు, జెడ్పీటిసిల భర్తలే నడిపిస్తూ అక్రమ దందా కు తెర లేపారని అన్ని శాఖల అధికారులకు నెల వారీగా మామూలు ముట్టడంతో సహకారం వారి వంతు అయితుంది అని సమాచారం.స్థానిక ముత్తారం మండలంలో అడవి శ్రీరాంపూర్ ఇసుక క్వారీ అది నుంచి వివాదస్పదమే కొత్తగా మళ్లీ అర్ధరాత్రి వేళా కొంతమంది నాయకులు కలిసి డీడీలు లేని లారీల్లో ఇసుక ను అక్రమంగా తరలిస్తున్నారు అని.... ఇదేంటని ప్రశ్నిస్తే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అని తాజాగా కలెక్టర్ ఫిర్యాదు అందింది. ఇక్కడ కొంతమంది నాయకులు జెడ్పీ చైర్మన్ పుట్ట.మధుకర్ అండతో కొన్ని వేల లారీల ఇసుక అక్రమంగా తరలించింది వాస్తవం. తరువాత చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఇసుక క్వారీ ని మూసినా తిరిగి మరల దానిని ప్రారంభించి స్థానిక నాయకులే అక్రమాలను దగ్గర ఉండి ప్రోత్సహిస్తున్న ట్టు సమాచారం. ఓ వైపు భూగర్భ జలాలు అడుగంటిపోతున్న అసలు ఎన్ని క్యూబిక్ మీటర్లు ఇసుక తవ్వుతున్నారో తెలీదు అక్రమాల లోతు ఎంతో తెలీదు. దయచేసి జిల్లా కలెక్టర్ ఈ ఇసుక క్వారీని సందర్శించాల్సిందిగా కోరుతున్నాం. అక్రమాలకు అడ్డుకట్ట వేయకపోతే కచ్చితంగా ఛలో అడవి శ్రీరాంపూర్ ఇసుక క్వారీ కి పిలుపుని ఇస్తాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

ఓటు హక్కు కోసం మంత్రి రజిని తప్పుడు చిరునామా

టీ మీడియా, జనవరి 4, గుంటూరు:

ఓటు హక్కు కోసం మంత్రి విడదల రజిని తప్పుడు చిరునామా ఇచ్చారు. గుంటూరులో ఖాళీ స్థలం చిరునామాతో మంత్రి దరఖాస్తు చేసుకున్నారు. పేర్కొన్న చిరునామాలో అపార్ట్మెంట్ ఉన్నట్లు ఆమె పేర్కొన్నారు. దీనిపై టిడిపి నేతలు అభ్యంతరం తెలిపారు. బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి తప్పుడు పత్రాలతో దరఖాస్తు చేశారని ఆరోపించారు. మంత్రి రజినికి గుంటూరులో ఓటు హక్కు ఇవ్వొద్దని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే చిలకలూరిపేట పరిధిలోని పురుషోత్తమపట్నంలో ఆమె ఓటు ఉందని టిడిపి నేతలు చెప్పారు. విడదల రజిని ప్రస్తుతం చిలకలూరిపేట నుంచి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఇటీవల ఆమెను గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సమన్వయకర్తగా వైసిపి నియమించింది. ఈ నేపథ్యంలోనే రజిని గుంటూరులో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.

అమెరికాలో క్యాపిటల్ భవనాలకు బాంబు బెదిరింపులు

టీ మీడియా, జనవరి 4, వాషింగ్టన్ :

అమెరికాలో బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం రేపుతున్నాయి. పలు రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు ఈ బెదిరింపులు రావడంతో అప్రమత్తమైన పోలీసులు వాటిని ఖాళీ చేయించారు. జార్జియా, కనెక్టికట్, కెంటుకీ, మిషిగాన్, మిన్నెసోటా, మిసిసిపీ, మోంటానా, మైన్, హవాయి రాష్ట్రాల క్యాపిటల్ భవనాలకు బుధవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) ఈ బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తుతెలియని ఈ-మెయిల్ ఐడి నుండి ఒకేసారి అన్ని ఆఫీసులకు ఈ బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వెంటనే భవనాలను ఖాళీ చేయించి డాగ్ స్క్వాడ్‌లతో తనిఖీలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బిఐ) తెలిపింది. ఇరాన్‌లో బుధవారం సైనిక ఉన్నతాధికారి సంస్మరణ కార్యక్రమంలో సంభవించిన జంట పేలుళ్ళలో వంద మందికిపైగా మరణించిన సంగతి తెలిసిందే. మరో 141మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మరగల కలుణాకర్ కుమారుడు పదో తరగతి విద్యార్థి అశోక్ కుమార్ (16) అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ఫోన్లో కుటుంబాన్ని పరామర్శించి అంతక్రియలు నిమిత్తం10వేలు రూపాయలు అందించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన నారమ్మ కృష్ణారెడ్డి మృతుని కుటుంబానికి 5వేలు రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మా వెంకటేష్, మాజీ ఎంపీపీ సుజాత రాజశేఖర్, ఆంజనేయులు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలను సద్వినియోగం చేసుకోవాలి

● కౌన్సిలర్ శ్రీ లక్ష్మి వేణుగోపాల్ యాదవ్

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజల పాలనకు తొలి అడుగు పడిందని కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ వేణుగోపాల్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ దాసరి సాయికుమార్ యాదవ్ యువ నాయకులు ఓర్సు వినోద్ అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 8 వ వార్డులో మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం సంబంధిత అధికారులతో కలిసి వారు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి నుండి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూర్చాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతో పాటు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బద్దుల భవాని,దాసరి పద్మ, కొమ్మశివ,యూత్ బాలరాజు, మైనార్టీ యువ నాయకులు ఆజాం,అమీర్ భాష, బాబా, వెంకటస్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన డా. జిల్లెల ఆదిత్య రెడ్డి

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని 21 వ వార్డులో మన్నెమ్మ స్వర్గీయులు అయినారు. అలాగే గొర్ల రాములు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని వార్డు అధ్యక్షుడు ద్వారపోగు విజయబాబు ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కుమారుడు యువ నాయకులు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మరణించిన వారి రెండు కుటుంబాలకు 6000/రూ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు అధ్యక్షులు ద్వారపోగు విజయ బాబు , యూత్ అధ్యక్షుడు ద్వారపోగు శివకుమార్, యూత్ జనరల్ సెక్రెటరీ ద్వారపోగు శివ శంకర్, ద్వారపోగు చిన్న, దానయ్య, మన్యం తదితరులు పాల్గొన్నారు.

స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు

● కృతజ్ఞతలు తెలిపిన సతీష్ యాదవ్

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

అఖిలపక్ష ఐక్య వేదిక ఆధ్వర్యంలో గత రెండు రోజుల క్రితం కాసింనగర్లో చేసిన కార్యక్రమానికి స్పందించిన ఎలక్ట్రిసిటీ యంత్రాంగం గురువారం కరెంటు ఎస్. ఈ , ఎస్ ఈ డివిజనల్ ఇంజనీర్ కలిసి ఏఈ తో కలిసి కాశీంనగర్లో ఇళ్ల మధ్యలో ఉన్న ట్రాన్స్ఫారం ఇళ్లపై నుండి వెళ్తున్న వైర్లను పరిశీలించి వాటికి సంబంధించిన స్థలాలను చూసి వారి శాఖాపరమైన పంచనామా చేశారు.తరువాత డి.ఈ ఆఫీస్ కి వెళ్ళిన ఐక్యవేదికకు త్వరలో ఎస్టిమేట్లు వేసి దానికి సంబంధించిన ఫండ్స్ వచ్చిన తర్వాత పని పూర్తి చేస్తామని చెప్పారు.ఈ సందర్భంగా డి.ఈకి ఎస్.ఈ కి ఆ ఊరి ప్రజలు, అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

క్రీడాకారిణి నందినికి ఘన సన్మానం

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

ఉమ్మడి పెబ్బేరు మండల పరిధిలోని శేరిపల్లి గ్రామానికి చెందిన కొండయ్య భాగ్యమ్మ దంపతులకు జన్మించిన నందిని కబడ్డీ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. గత సంవత్సరం డిసెంబర్ 23వ తేదీన బిజినపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన అండర్ 17

భవిషత్ అవసరాలు తగిన విధంగా విద్యుత్ ఉత్పత్తి

● డిప్యూటీ సి ఎం బట్టీ విక్రమార్క

టీ మీడియా, జనవరి 4, హైద్రాబాద్ :

రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థల సామర్థ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ అంచనాల ప్రకారం 2031-32 నాటికి పెరగనున్న రాష్ట్ర విద్యుత్ అవసరాలను పరిగణలోకి తీసుకొని ఆయా వ్యవస్థల సామర్థ్యం పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర విద్యుత్ శాఖపై గురువారం ఆయన సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి, ట్రాన్స్కో, జెన్ కో ఇంచార్జ్ సిఎండి సయ్యద్ ముర్తుజా రిజ్వీ, ఇతర అధికారులు

సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తులో విద్యుత్ కొరత లేకుండా ఉండేందుకు రామగుండం ఎన్టిపిసి ఫేజ్-2 లో 2400 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇందుకోసం ఎన్టిపిసితో సంప్రదింపులు జరపాలని చెప్పారు. సింగరేణి బొగ్గు గనుల సంస్థ ఆధ్వర్యంలో జైపూర్ థర్మల్ పవర్ ప్లాంట్ లో అదనంగా 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన పవర్ ప్లాంట్ నిర్మాణం పనులను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ఎన్టిపిసి ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా తొలి విడతలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్లను ఎన్టిపిసి నిర్మాణం చేస్తున్నదని అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. వచ్చే వేసవిలో రాష్ట్రంలో నిరంతర విద్యుత్ సరఫరా కు ఎలాంటి ఇబ్బంది రాకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

● కౌన్సిలర్ శ్రీదేవి గౌతమ్ గౌడ్

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణా రావు సూచన మేరకు గత పాలనలో లాగా కాకుండ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవలి సూచించారు. వారి ఆదేశానుసారం అర్హులు ఐన ప్రతి ఒక్కరి దరఖాస్తు పరిశీలించి తీసుకోవడం జరిగింది. ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు ఈ నెల 6వ తేదీ వరకు ప్రతి ఒక్కరి దరఖాస్తులు స్వీకరించబడుతాయి. అని మున్సిపల్ కమీషనర్ రాజయ్య,కౌన్సిలర్ గౌతమ్ గౌడు, శ్రీదేవి కౌన్సిలర్ తెలియజేశారు. ఈ ప్రజా పాలన 5వ రోజు కార్యక్రమం లో కౌన్సిలర్ శ్రీదేవి తో పాటు మున్సిపాలిటీ అధికారులు, అంగన్వాడీ ఆశ కార్యకర్తలు, 19 వ వార్డ్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగిన ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ

● టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పెబ్బేర్ పట్టణ కేంద్రంలోని ఎనిమిదవ వార్డులో గురువారం స్థానిక జర్నలిస్టులు అతిక్ పాష, ఖాదర్ బాషాలు తమ ప్రజాపాలన దరఖాస్తును పూర్తి చేసి అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చారెడ్డి, రాఘవేంద్ర, యండి ముస్తాక్, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడి టీచర్,ఆశ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామ సభ

టీ మీడియా, జనవరి 4, మహానంది:

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని సచివాలయం 1వద్ద సర్పంచ్ చంటి అధ్యక్షతన గ్రామసభ గురువారం నిర్వహించారు. పలువురు గ్రామంలోని పలు సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు ఇర్ఫాన్, శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు కై

● తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

టీ మీడియా, జనవరి 4, మహానంది:

మహానంది మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మహానంది తహశీల్దార్ జనార్దన్ శెట్టి కి గురువారం మండల జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు. ఇందుకు స్పందించిన తాహసిల్దార్ జర్నలిస్టుల ఇళ్లస్థలాలకై ఉన్నత అధికారులతో చర్చించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ బాలకృష్ణ, సిటీ కేబుల్ రిపోర్టర్ కృష్ణమూర్తి బాబు, సూర్య రిపోర్టర్ వెంకటశివుడు, ప్రజాశక్తి రిపోర్టర్ మహేష్ బాబు, పల్లె వెలుగు రిపోర్టర్ నాగరాజు, టీ మీడియా రిపోర్టర్ రఫీ, వెలుగు సూర్య రిపోర్టర్ శీను,తేజ న్యూస్ రిపోర్టర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

● పి.శివసాయి, సొప్పరి బీచుపల్లి

టీ మీడియా, జనవరి 4, పెబ్బేరు :

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకోవాలని పి.శివసాయి, సొప్పరి బీచుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ప్రజాపాలన దరఖాస్తులలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులైన పి.శివసాయి, సొప్పరి బీచుపల్లి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం తమ జీవితాలే త్యాగం చేసి పోరాడామని, ఎందరో ఆత్మ బలిదానాలు చేసుకోగా, ఎందరో మహానుభావులు తెలంగాణ సాధన కోసం ఉద్యమించగా ఏర్పడిన తెలంగాణలో.. రాష్ట్రంలో గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపును కల్పిస్తారేమోనని ఆశతో ఎదురు చూస్తే చివరికి ఉద్యమకారుల ఆశలు అడియాశలు కాగా, గద్దెనెక్కిన కేసీఆర్ ఉద్యమకారులను దారుణంగా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 12 వందల మంది తెలంగాణా కోసం ఆత్మ బలిదానాలు చేసుకోగా బీఆర్ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం వారికి మేలు చేయాల్సింది పోయి వారి ఇంటి అడ్రస్ లు దొరకలేదని అనడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములై పోరాడి కేసులై జైలుకు వెళ్లి తమ జీవితాలను త్యాగం చేసిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం చేరదీసి మంచి గుర్తింపుని ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు.

రామగుండం సిపిగా ఎల్ ఎస్ చౌహాన్

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

రామగుండం పోలీస్ కమిషనర్ గా ఎల్ ఎస్ చౌహాన్ ను గురువారం తెలంగాణ ప్రభుత్వం నియమించింది. గోదావరిఖని సబ్ డివిజన్ అధికారిగా 2001 నుంచి 2004 వరకు పనిచేసిన చౌహాన్ ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ వివిధ హోదాల్లో పనిచేశారు. ప్రస్తుతం జోగుళాంబ గద్వాల రేంజ్ డీఐజీగా పనిచేస్తున్న చౌహాన్ కు సీపీగా బాధ్యతలు అందించారు.

ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి మోడీ

● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో వికసిత్ భారత్ 2024 కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి%డ%జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అచ్చంపేట కంటెస్టెడ్ ఎమ్మెల్యే దేవని సతీష్ మాదిగ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవని సతీష్ మాదిగ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ అవినీతి అసమర్థ పాలనకు విసిగివేసారిన ప్రజలు 2014, 2019లో పూర్తిస్థాయి మెజారిటీతో ప్రధానిగా నరేంద్ర మోడీకి అవకాశం ఇచ్చారని గడిచిన 10 ఏళ్లలో 140 కోట్ల ప్రజల ఆర్థిక అభివృద్ధి, దేశ సమగ్రత, ప్రపంచంలో భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా నిలిపే ప్రక్రియలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయం సాధించారని అభివృద్ధి చెందిన దేశాలను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అతిపెద్ద ఐదవ ఆర్థిక శక్తిగా భారత్ నిలిచిందని పేర్కొన్నారు. దేశంలో 14 లక్షల కోట్ల అవినీతికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ సారథ్యంలోని యూపీఏ పేరు మార్చుకొని ఇండియా కూటమిగా ఎన్నికల్లోకి రాబోతుందని ప్రాంతీయ పార్టీల తోకలు పట్టుకుని సముద్రాన్ని దాటాలని కాంగ్రెస్ కోరిక నెరవేరదని కాంగ్రెస్ పార్టీలు చిల్లరమల్లెల రాజకీయాలకు దేశ ప్రజలు ఆకర్షితులు కారని 2024 లో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో 400 పై చీలుకు సీట్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడవసారి ముచ్చటగా ప్రధాని పీఠం ఎక్కబోతున్నారని, తెలంగాణ రాష్ట్రంలో 15 లోక్సభ స్థానాలను ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మహబూబ్నగర్ పార్లమెంటు , నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానాలను బిజెపి అత్యధిక మెజార్టీతో గెలవబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, జిల్లా అధికార ప్రతినిధి గోర్ల బాబురావు, పట్టణ అధ్యక్షులు బచ్చురాము, పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వారణాసి ఓం ప్రకాష్ చారి, యువ నాయకుడు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

● తూడి మేఘారెడ్డి

టీ మీడియా, జనవరి 4, రేవల్లి :

మండల కేంద్రానికి చెందిన కట్టేకాల బాలస్వామి గత కొంతకాలంగా ఎడమ కాలు విరగడంతో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కాలం గడిపాడు. అయినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. చివరికి తన కాలు బాగా కాకపోవడంతో బాధితుడు, దెబ్బతిన్న కాలు మొత్తం విషం గా మారే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పడంతో. అతని కాలు తీసివేయడం జరిగింది. ఇట్టి విషయం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఎమ్మెల్యే మేఘారెడ్డి తో చెప్పగా, ఆయన వెంటనే బాధితుని కుటుంబానికి 5000 రూపాయలను ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీల రెడ్డి తో పంపించారని తెలిపారు. గురువారం బాధిత కుటుంబానికి 5000 రూపాయలును ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవల్లి ఎంపిటిసి అంజనమ్మ రాములు, బాల్ రెడ్డి, సురేష్, సుధాకర్, వెంకటయ్య, బాలయ్య, మల్లేష్, కృష్ణయ్య, వెంకట్ స్వామి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏదుల మండల కేంద్రంగా ఉండడం ఖాయం

● ఎమ్మెల్యే మేఘా రెడ్డి

టీ మీడియా, జనవరి 4, రేవల్లి :

గోపాల్ పేట మండలంలోని ఏదుల గ్రామంలో గురువారం 6 వ రోజు కొనసాగిన ప్రజాపాలన కార్యక్రమం లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదుల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేసుకుందామని అన్నారు. మండల కేంద్రం ఏర్పాటుతో పాటు మౌలిక సదుపాయాలైన తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, గ్రామంలో ఇతర ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలో బస్సు షెల్టర్ గ్రామాభివృద్ధి కావలసిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకుందామన్నారు. గత బి ఆర్ఎస్ పాలనలో ఏదుల రిజర్వాయర్ ఏర్పాటులో అందినంత దోచుకున్నారే తప్ప ఏదుల రిజర్వాయర్ ఏర్పాటుతో వనపర్తి నియోజకవర్గంలోని ఒక ఎకరానికి కూడా నీరు అందే అవకాశాలు లేవని ఆయన పేర్కొన్నారు. రిజర్వాయర్ ఏర్పాటుతో ప్రజాప్రతినిధులు, నాయకులు బాగుపడ్డారే తప్ప ఏదుల గ్రామానికి చెందిన ఏ ఒక్క రైతుకు కూడా లబ్ధి చేకూరలేదని ఆయన అన్నారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహాలకు లోను కాకుండా పతి ఒక్కరూ 6 గ్యారంటీల పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడికి వంద రోజులలో వారి కి సంబంధించిన పథకం యొక్క లబ్ధి చేకూరుతుందని ఆరు గ్యారెంటీలే కాకుండా ఇతర సమస్యలు ఏవైనా అధికారులకు తెల్ల కాగితంపై రాసి ఇవ్వవచ్చునని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి, ఎంపిటిసి నరేందర్, ఉప సర్పంచ్ మొగిలి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మొగిలి మాసన్న, మాజీ ఎంపిటిసి వెంకటయ్య, కాంగ్రెస్ నాయకుడు వాడల పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు పర్వతాలు, సత్యశీలా రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 8వ రోజుకు చేరుకున్న ప్రజాపాలన దరఖాస్తులు

టీ మీడియా, జనవరి 4, రేవల్లి :

తెలంగాణ రాష్ట్ర మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటించడంతో, మండలంలోని నాగపూర్, తల్పునూర్ గ్రామాలలో గురువారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. నాగపూర్ గ్రామంలో స్వీకరించిన దరఖాస్తులో 787 అప్లికేషన్ ఫామ్ లు వచ్చాయని అదేవిధంగా తలుపునూరు గ్రామంలో 884 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ లక్ష్మీదేవి, ఎంపీడీవో సుజాత తెలిపారు. ఈ సందర్భంగా నాగపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అధికారం చేపట్టిన కేవలం నెల రోజులోపే దరఖాస్తుల ప్రక్రియ చేపట్టిందని, దరఖాస్తులు పరిశీలించిన తర్వాత పథకాల అమలు జరుగుతుందని ఈనెల 6వ తారీకునే కాకుండా మిగతా రోజులలో కూడా దరఖాస్తులను తీసుకునే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. పేదరికం అనేది లేకుండా చేయడమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని పేర్కొన్నారు. ఇది దొరల తెలంగాణ కాదని, ప్రజల తెలంగాణ అని సామాజిక తెలంగాణ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇచ్చిందని, ప్రజలందరి కోరిక మేరకు మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీల పథకాలను ప్రకటించిందని, ప్రతి ఒక్కరికి పథకాలు అమలు అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులతో మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని చెప్పడమే కాకుండా దరఖాస్తు ఫారాలు అందరికీ సరిపోయే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యుత్ అధికారులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురుకులాల్లో పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు చెల్లించాలి

● ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురుకులాల్లో గత ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులను తక్షణమే చెల్లించాలని గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,ట్రైబల్ వెల్ఫేర్ లలో గత ఐదు నెలలుగా 5,485 కోట్లు పెండింగ్లో మెస్ బిల్లులు ఉన్నాయి. దీనివల్ల గురుకులాల్లో విద్యార్థులకు సరైన మెనూ అమలు కాకపోవడంతో పాటు నాసిరకంగా మెనూ అమలవుతుంది. తక్షణమే పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కి అందివ్వడం జరిగింది. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మల్లేష్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కల సాకారం కావాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే

● మెడికల్ కాలేజీ విద్యార్థులతో రామగుండం ఎమ్మెల్యే

టీ మీడియా, జనవరి 4, గోదావరిఖని :

ప్రభుత్వ సింగరేణి వైద్య కళాశాలలో కళాశాల సంచాలకులు ఉమ బిందు ఆహ్వానం మేరకు ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మెడికల్ కాలేజీకి విచ్చేసి వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాటామంతి చేపట్టి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యానికి చేరుకోవాలని అంటే క్రమశిక్షణతో ఏకాగ్రతతో తమ బాధ్యతగా విద్యను అభ్యసించడం ద్వారా తల్లిదండ్రుల కల సాకారం అవుతుందని ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించరాదని ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూనే ఉండాలని జ్ఞానం అనేది ఎంత నేర్చుకున్నా ఇంకా మిగిలే ఉంటుందని ఎప్పటికప్పుడు కొత్త విషయాల పట్ల విజ్ఞానం పట్ల మక్కువ పెంచుకోవాలని వైద్య విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అలాగే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్న పేషంట్లను పరామర్శించి వారి బాగోగులు తెలుసుకోవడం జరిగింది. వైద్య సిబ్బందితో మాట్లాడి పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందజేయాలని పేషంట్ల పట్ల చులకన భావంతో మెదలరాదని ఏదైనా సమస్య ఉంటే నాకు తెలియజేయడని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఆయా విభాగాల అధ్యక్షులు విద్యార్థులు,వైద్య అధ్యాపకులు, మెడికల్ కాలేజ్ సిబ్బంది,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

టీ మీడియా, జనవరి 4,ముదిగొండ

అర్హులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ముదిగొండ మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని, దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, కందుల బాలచందర్, శంకరయ్య, వంశీ, రంగారావు, గంట వెంకట్రావు, కృష్ణ, చిర్రా శ్రీను, తోటమల్ల ఉదయ్కుమార్, పల్లె సురేష్, కటారి నాగరాజు ఉన్నారు.

సంఘం అధ్యక్షులకు ఘన సన్మానం

● తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో వెల్డింగ్ ఇంజనీరింగ్ మోటార్ వైరింగ్ అధ్యక్షులకు గౌరవ అధ్యక్షులకు వైస్ ప్రెసిడెంట్ లకు సలహాదారులకు కార్యదర్శులకు ఘనంగా శాలువతో సన్మానించిన తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు. యంఏ ఖాదర్ పాష. టీజేఏసీ జిల్లా కన్వీనర్ ప్రజా వాగ్గయాకారులు రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ.. జిల్లాలో మంగళవారం రోజు జరిగినటువంటి సంఘం ఎన్నికల్లో వెల్డింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎన్నికైన సభ్యులను అధ్యక్షులు అయినటువంటి వారిని బ్రహ్మంగారి గుడి ఫంక్షన్ హాలులో సభ్యులను సత్కరించడం జరిగింది. వారికి సంఘం నాయకులకు కర్షకులకు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం వారికి గుర్తించి ఇన్సూరెన్స్ ప్లాట్లు కులవృత్తుల సంఘాల భవనాలు కూడా ఏర్పాటు చేయాలని అదేవిధంగా అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకుపోతామని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వి.బ్రహ్మయ్య చారి గౌరవాధ్యక్షులు వెల్డింగ్ అసోసియేషన్ , ప్రెసిడెంట్ పి. కృష్ణయ్య, మెగా ప్రెసిడెంట్ , మోహన్, మోటర్ వైరింగ్ ప్రెసిడెంట్. శ్రీహరి,వైస్ ప్రెసిడెంట్. రామకృష్ణ,శాంతయ్య, సలహాదారులు రాము, కార్యదర్శి నరేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ తెంగాణ జన సమితి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. షఫీ,టౌన్ అధ్యక్షులు. కె. రఘు నాయుడు, రాజేష్ కుమార్ శెట్టి, తెలంగాణ ఉద్యమకారుడు గిరిజన అధ్యక్షులు జాతృనాయక్,మోచి సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ బాబు, వినోద్ ఆచారి,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుకున్న బిఆర్ఎస్ కౌన్సిలర్ల బృందం

● అవిశ్వాసం అనేది ఒక అపోహ.. టి కప్పులో తుఫాన్

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

బిఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,మాజీ ఎం.పి రావుల చంద్రశేఖరరెడ్డి తో గురువారం ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. మాలో సమన్వయ లోపం, సమాచార లోపం వల్ల మాలో బిన్నాబిప్రాయలు కలిగాయని వాటినీ సరిద్దిద్దుకొని ఐక్యమత్యంగా ప్రజా సేవకు అంకితం అయ్యి పార్టీ ప్రతిష్ట,నాయకుల విశ్వాసం నిలబెడతామని అన్నారు. నిరంజన్ రెడ్డి ,చంద్రశేఖర్ రెడ్డి సలహాలు సూచనలతో పట్టణ అభివృద్ధి కొనసాగిస్తామని అన్నారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. మీ రాజకీయ భవిష్యత్తుపై నేను ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధికి చేయూత అందిస్తానని అన్నారు. రావుల.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మన ఐక్యత మన బలమని కష్టాలు,నష్టాలు కలసి పంచుకొని పార్టీ అభివృద్ధికి తోడుగా ఉందామని అన్నారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్స్,బి.అర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళులు

● ప్రిన్సిపాల్ రుక్మేందర్

టీ మీడియా, జనవరి 4, వనపర్తి బ్యూరో :

లలితా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రుక్మేందర్ గోపాల్ పేట్ మండలం లలితా పబ్లిక్ స్కూల్ లో మహనీయులకు నివాళులు అర్పించారు. ఫ్రెంచ్ విద్యావేత్త, స్రృష్టికర్త, ప్రపంచ అఃధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు "లూయీ బ్రెయిలీ "జయంతి,ప్రపంచ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త,గణితవేత్త, ఖగోళ శాస్త్రవేత్త , సిద్ధాంతకర్త, తత్వవేత్త, ప్రపంచంలో అందరికంటే గొప్ప శాస్త్రజ్ఞుడు,ప్రకృతి సిద్ధమైన తత్వశాస్త్రం,ఆధునిక ప్రపంచం సైన్స్ పితామహుడు " ఐజాక్ న్యూటన్" జయంతి సందర్భంగా ఇరువురి చిత్ర పటాలకు పూలమాలలు వేసి పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్, కరస్పాండెంట్ రాములమ్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల, చిన్నారులు నివాళు లర్పించారు. పాఠశ